بِسۡمِ اللّٰہِ الرَّحۡمٰنِ الرَّحِیۡمِ    نَحۡمَدُہٗ وَنُصَلِّیۡ عَلٰی رَسُوۡلِہِ الۡکَرِیۡمِ    وَعَلٰی عَبۡدِہِ الۡمَسِیۡحِ الۡمَوۡعُوۡدِ

**Summary of Friday Sermon Hazrat Khalifatul Masih V 27.05.2022 (Telugu)**

## ఇస్లాం ప్రగతి తర్వాత అల్లాహ్ తఆలా హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాంతో చేసిన వాగ్దానములు తప్పక పూర్తి అగును, ఖిలాఫత్ విధేయులు అల్లాహ్ తఆలా శుభములకు వారసలగుదురు

హజ్రత్ అమీరుల్ మోమినీన్ ఖలీఫతుల్ మసీహిల్ ఖామిస్ అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్ 27.05.2022 తేదీన - మస్జిద్ ముబారక్, ఇస్లామాబాద్‌లో ప్రసంగించిన ఖుత్బా జుమా సారాంశము

**అష్హదు అల్లా ఇలాహ ఇల్లల్లాహు వహ్దహు లా షరీకలహు వ అష్హదు అన్న ముహమ్మదన్ అబ్దుహు వ రసూలుహు. అమ్మా బఅదు ఫఅవూజు బిల్లాహి మినష్షైతా నిర్రజీమ్- బిస్మిల్లా హిర్రహ్మా నిర్రహీం - అల్ హమ్దు లిల్లాహి రబ్బిల్ ఆలమీన్ - అర్రహ్మా నిర్రహీం - మాలికి యౌమిద్దీన్- ఇయ్యాక నఅబుదు వ ఇయ్యాక నస్తయీన్ - ఇహ్దినస్సిరాతల్ ముస్తఖీమ- సిరాతల్లజీన అన్ అమ్‌త అలైహిం ఘైరిల్ మఘ్జూబి అలైహిం వలజ్జాల్లీన్. (ఆమీన్)**

తషహ్హుద్, తఅవ్వుజ్, సూర ఫాతిహా పఠనానంతరం హుజూరె అన్వర్ అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్ ఇట్లనిరి.

నేడు మే 27వ తేదీ. అహ్మదియ్య జమాఅత్‌లో ఈ రోజును ఖిలాఫత్ దినోత్సవముగా జరుపుకొంటారు. మనము ప్రతి సంవత్సరం ఖిలాఫత్ దినోత్సవ సభలు నిర్వహిస్తుంటాము. కాని ఎందుకు? ఈ ప్రశ్నకు గల సమాధానమును మనము అనుక్షణం గుర్తుంచుకోవలెను. దీని గురించి ఆలోచించాలని, గమనించవలెనని మన పిల్లలకు కుడ చెప్పవలెను. ఈ రోజు (ఖిలాఫత్) 1908 మే 27వ తేదీ నుండి ప్రారంభమయ్యెను. అప్పుడు అల్లాహ్ తఆలా తన వాగ్దానముల మేరకు మనందరిని అనుగ్రహిస్తు అహ్మదియ్య జమాఅత్‌లో ఖిలాఫత్‌ను జారీ చేసెను.

చివరి కాలములో మీలో ఖిలాఫత్ ఏర్పడునని హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం తెలిపిరి. ఇలా చెప్పిన తర్వాత వారు మౌనము దాల్చిరి. కావున ఈ ఖిలాఫత్ వ్యవస్థ ఒక సుదీర్ఘ కాలము వరకు కొనసాగునని తెలుస్తుంది. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం తర్వాత ఈ వ్యవస్థ ఏర్పడి త్వరలోనే ముగిసిపోవునని ఈ మౌనము ద్వారా తెలుస్తుందని భావించేవారు తప్పుగా ఆలోచిస్తున్నారు. ఈ వ్యవస్థ కొనసాగునని స్వయంగా హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం స్పష్టము చేసి వుండిరి.

హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఇట్లనిరి. మీరు ద్వితీయ దైవ శక్తిని కూడ దర్శించడం తప్పని సరి. దాని రాక మీ కొరకు ఉత్తమమగును. ఆ పరంపర ప్రళయ దినము వరకు కొనసాగును. నేను వెళ్లిపోనంత వరకు అది రాలేదు. కావున నేను వెళ్లిపోయిన తర్వాత అల్లాహ్ తఆలా ఆ ద్వితీయ దైవ శక్తిని మీ కొరకు పంపించును. అది శాశ్వతంగా మీకు తోడుగా వుండును.

అహ్మదియ్య ఖిలాఫత్‌తో ముడిపడివున్న, తమ సంతానమునకు కూడ ఉపదేశమిస్తున్న మనలోని వ్యక్తులు చాలా అదృష్టవంతులు. ఖిలాఫత్‌ను ఒక కాలము వరకు పరిమితం చేయదలచిన వారు లేదా ఇటువంటి ఆలోచన కలిగిన వారు గతము మాదిరిగా విఫలము, అపజయమునకు గురగుదురు.

ఇస్లాం ద్వితీయ ప్రచారము, ప్రగతి గురించి హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాంతో చేయబడిన వాగ్దానములు తప్పక పూర్తి అగును. ఇస్లాం విజయ రోజులను జమాఅత్ ఇన్‌షాఅల్లాహ్ తప్పక చూడును. ఖిలాఫత్‌తో ముడిపడివున్న వారు అల్లాహ్ తఆలా శుభములకు వారసులగదురు.

అల్లాహ్ తఆలా ద్వారా అందుకున్న ఏ వాగ్దానములను హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ప్రస్తావించారో అవి తప్పక ఉన్నత స్థాయికి చేరును. వారి (అ) తర్వాత ఏర్పడిన ఖిలాఫత్ వ్యవస్థ ద్వారనే ఇది సాధ్యమగును. అల్లాహ్ తఆలా జమాఅత్‌కు అభివృద్ధి అందిస్తున్నాడు. స్వయంగా ప్రజలకు మార్గదర్శనం చేస్తున్నాడు. ఖిలాఫత్‌తో వారిని జోడిస్తున్నాడు. ఇది మానవునికి సాధ్యపడే విషయం కాదు. జమాఅత్ సభ్యులను, వర్తమాన ఖలీఫాను సాటిలేని ఒక గట్టి బంధముతో జోడించుట మానవునికి సాధ్యపడదు.

ఏ విధంగానైతే ప్రజలు హజ్రత్ ఖలీఫతుల్ మసీహిల్ అవ్వల్ (అనగా మొదటి ఖలీఫా) బైఅత్ చేశారో చూసినచో అది కేవలం అల్లాహ్ తఆలా సహాయ సహకారమని స్పష్టమగును. ప్రతి పక్షములో వుండే కొందరు దాంబికులు తప్ప ఖిలాఫత్ అభిమానులు, ప్రేమికులు పెరుగుతూనే పోయారు. అనంతరం ద్వితీయ ఖిలాఫత్ సందర్భమున ఆ వ్యతిరేకులే అల్లరి చేసిరి. వారు తప్పుదోవ పట్టించినను, అల్లరి చేసినను, పీడనము, అశాంతి కలిగించినను జమాఅత్ ఎలా వేగంగా అభివృద్ధి చెందినదో ప్రపంచము చూసినది. ప్రపంచములో ప్రచార కేంద్రములు తెరువబడినవి, మస్జిదులు నిర్మించబడినవి, లిటరేచర్ ముద్రించబడెను. ఏ పనులను చేయుటకు హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం అవతరించిరో అవి ముందుకు కొనసాగినవి. తర్వాత తృతీయ ఖిలాఫత్‌లో కూడ ప్రభుత్వము కఠిన దాడులు చేసినను అల్లాహ్ తఆలా జమాఅత్‌కు అబివృద్ధి అందించెను. జమాఅత్ చేతిలో భిక్షాటన గిన్నె పెట్టుతామని ప్రగల్భాలు పలికిన వారు స్వయంగా క్షీణ స్థితిలో ఈ లోకమును విడిచి వెళ్లిపోయారు. తర్వాత నాలుగవ ఖిలాఫత్‌లో కూడ ప్రగతికి నాంది పలికే ఒక అధ్యాయము తెరుచుకున్నది. అల్లాహ్ తఆలా సహాయ సహకారాల దృశ్యములను జమాఅత్ చూసినది. ఇస్లాం ప్రచారము కొరకు క్రొత్త క్రొత్త మార్గములు తెరుచుకున్నవి. వర్తమాన ఖలీఫా చేతులు కోసివేయాలని భావించిన ప్రజల చేతులు కోసివేయబడ్డవి. ఆకాశములో వారి శరీరము చెల్లా చెదురైనది. కాని జమాఅత్ అభివృద్ధి ఆగలేదు. ప్రచార మైదానము విశాలమైనది. ఎమ్.టి.ఏ. ప్రారంభమైనది. తద్వారా ప్రతి గృహములో జమాఅత్ సందేశము ప్రసారమవడం మొదలైనది. అల్లాహ్ తఆలా వాగ్దానములు పూర్తి అగుటకు ఇది సాక్ష్యము కాకపోతే మరేమిటి. ఇలాగే ఐదవ ఖిలాఫత్‌తో కూడ అల్లాహ్ తఆలా తన సహాయ సహకారాల దృశ్యములను చూపించెను. ఎమ్.టి.ఏ. ఒక్క చానల్ తర్వాత ఇప్పుడు 7,8 చానళ్లు నడుపస్తున్నవి. ప్రపంచములోని వివిధ భాషలలో వివిధ ప్రసారాల అనువాదములు మొదలైనవి. ప్రపంచములోని ప్రతి కోణములో గతములో ఎమ్.టి.ఏ. చేరని ప్రాంతములో సైతం ఎమ్.టి.ఏ. చేరుతున్నది. అక్కడ నివాసముండే ప్రజల మాతృ భాషలో ఆయా దేశముల, ఆయా ప్రాంతముల ప్రజలకు అహ్మదియ్యత్ నిజమైన ఇస్లాం సందేశము చేరుతున్నది. తద్వారా లక్షలాది మందికి అహ్మదియ్యత్‌లో ప్రవేశించే భాగ్యము కలుగుతుంది. ఎమ్.టి.ఏ., రేడియో ద్వారనే కాక స్వయంగా అల్లాహ్ తఆలా కూడ ప్రజలకు మార్గదర్శనం చేస్తున్నాడు.

స్వప్నముల ద్వారా, లిటరేచర్ ద్వారా అహ్మదియ్యత్‌ను స్వీకరించే అనుగ్రహము ప్రజలకు కల్పించెను.

అల్లాహ్ తఆలా స్వయంగా ప్రజలకు హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాంను స్వీకరించే అనుగ్రహము వారి కాలములోనే ఏ విధంగా కల్పించెనో అహ్మదియ్య జమాఅత్ చరిత్ర పఠించినచో మనకు తెలుస్తుంది. ఇదే పరంపర హజ్రత్ ఖలీఫతుల్ మసీహిల్ అవ్వల్ హయాంలో కూడ కొనసాగెను. అల్లాహ్ తఆలా స్వయంగా మార్గదరశనము చేసెను. తర్వాత ద్వితీయ ఖిలాఫత్ కాలములో కూడ ఇటువంటి చాలా సంఘటనలు సంభవించినవి. ఏ విధంగా అల్లాహ్ తఆలా తమ పూర్వీకులకు అహ్మదియ్యత్‌ను స్వీకరించే అనుగ్రహము కల్పించెనో పాత వంశములలో కథనములు కొనసాగుతున్నవి. ఈ పరంపర తృతీయ ఖిలాఫత్‌లో కూడ కనిపిస్తుంది. అహ్మదియ్యత్‌ను స్వీకరించుటకు అల్లాహ్ తఆలా నాలుగవ ఖిలాఫత్‌లో కూడ ప్రజలకు మార్గదర్శనం చేసెను. ఇదంతా హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాంతో అల్లాహ్ తఆలా చేసిన వాగ్దానముల ఫలితమే. ఇలా ప్రతి ఖిలాఫత్ కాలములో జమాఅత్ పెరుగుతూ పోయినది. ఐదవ ఖిలాఫత్‌లో కూడ అల్లాహ్ తఆలా ఇలాగే వ్యవహరించెను. ప్రచారము కొరకు క్రొత్త క్రొత్త మార్గములను తెరుస్తున్నాడు. ఇస్లాం స్వచ్ఛమైన సందేశమైన బోధ అయిన హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం సందేశమును వినుటకు, స్వీకరించుటకు అల్లాహ్ తఆలా ప్రజల దృష్టిని ఆకర్షింప జేస్తున్నాడు. అహ్మదియ్యత్‌ను స్వీకరించే అనేక సంఘటనలు ప్రత్యేక దైవ సహాయమును తెలియజేస్తున్నాయి. వాస్తవానికి మానవ ప్రయత్నముతో మానవులు ఎన్నడు ఇలా స్వీకరించలేరు.

ప్రపంచవాప్తంగా స్వప్నముల ద్వారా అహ్మదియ్యత్‌ను స్వీకరించే అనేక సంఘటనలను హుజూరె అన్వర్ అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్ ప్రస్తావించారు.

అనంతరం ఇట్లనిరి. అల్లాహ్ తఆలా ప్రజల హృదయములలో కల్పిస్తున్న వినమ్రత, విశ్వాసభరిత అనుబంధము ఇది. ప్రళయ దినము వరకు ఇటువంటి వినమ్రత, విశ్వాసభరిత అనుబంధములో ముందడుగు వేస్తున్న ప్రజలను హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం జమాఅత్‌నకు అల్లాహ్ తఆలా అందిస్తుండును. అహ్మదియ్య ఖిలాఫత్‌కు కూడ అందించును. ఇన్ షాఅల్లాహ్. ప్రాపంచీకులు దీనిని అర్థము చేసుకోలేరు.

హుజూరె అన్వర్ ఇట్లనిరి. జర్మనీలో ఒక అరబ్ వ్యక్తి బైఅత్ చేయగా అతని పరిచయస్తులు నువ్వు ఖాదియానీ అయినావా? అని అడిగిరి. ఆ క్రొత్త అహ్మదీ ఇట్లు సమాధానమిచ్చెను. ఇక్కడ మీరు వంద మంది అరబ్బులు వున్నారు. మీరు ఏదేని ఒక విషయములో ఏకాభిప్రాయానికి రాలేరు. అహ్మదియ్య జమాఅత్‌లో ఒక ఇమామ్ వున్నాడు. వారి ఆదేశముల మేరకు జమాఅత్ నిలబడును, కూర్చొనును. అందుకే దాని పనులలో శుభములు కలుగుతున్నవి. అహ్మదీయులను విడిచి మీతో కలిసి వుండుటకు మీలో వున్నటువంటి ఒక్క విశిష్టత ఏమిటో చెప్పండి.

హుజూరె అన్వర్ ఇట్లనిరి. ఖిలాఫత్‌తో ముడిపడి వున్నంత వరకు ప్రతి అహ్మదీ అల్లాహ్ తఆలా శుభములకు వారసుడగును. ఇందుకు మనము మన కర్మలను అల్లాహ్ తఆలా బోధకు అనుగుణంగా మార్చుకోవలెను. అప్పుడే ఈ వరము ప్రయోజనము కలిగించును. విశ్వాసము ప్రకటించిన తర్వాత

విశ్వాసమునకు అనుగుణంగా కర్మలను ఆచరించేవారు ఖిలాఫత్ శుభములను పొందుతారని అల్లాహ్ తఆలా వాగ్దానము చేసెను. అనగా మనము అల్లాహ్ తఆలాను పూర్తిగా విశ్వసిస్తు అతని ప్రార్థన హక్కులను చెల్లించవలెను, మన ప్రతి పని అల్లాహ్ తఆలా ప్రీతిని అన్వేషించు విధంగా వుండవలెను. అప్పుడే మనము ప్రయోజనము పొందగలము.

హుజూరె అన్వర్ ఇట్లనిరి. ప్రతి అహ్మదీకి ఖిలాఫత్‌తో వధేయత, విశ్వసనీయతతో కూడిన అనుబంధము వుండవలెను. ఇటువంటి ప్రమాణమునకు చేరకున్న వారే బైఅత్ హక్కు చెల్లించేవారగుదురు. ఖిలాఫత్‌తో చేసిన బైఅత్ హక్కును నిర్వర్తించువారిగా, అల్లాహ్ తఆలా శుభములను పొందువారిగా అల్లాహ్ తఆలా మనందరిని అనుగ్రహించుగాక!

**అల్ హందులిల్లాహి నహ్మదుహు వనస్తఈనుహు వనస్తఘ్ఫిరుహు వ నూమిను బిహి వ నతవక్కలు అలైహి వ నవూజు బిల్లాహి మిన్ షురూరి అన్ఫుసినా వ మిన్ సయ్యిఆతి ఆమాలినా మంయ్యహ్దిహిల్లాహు ఫలా ముజిల్లలహు వమంయ్యుజ్లిల్హు ఫలా హాదియలహు వనష్హదు అల్లా ఇలాహ ఇల్లల్లాహు వనష్హదు అన్న ముహమ్మదన్ అబ్దుహు వ రసూలుహు. ఇబాదల్లాహి రహిమకుముల్లాహి ఇన్నల్లాహ యఅమురు బిల్ అద్లి వల్ ఇహ్సాని వ ఇయితా ఇజిల్ ఖుర్బా వ యన్హా అనిల్ ఫహ్షాఇ వల్ మున్కరి వల్ బఘిఇ యఇజుకుం లఅల్లకుం తజక్కరూన్. ఉజ్కురుల్లాహ యజ్కురుకుం వద్వూహు యస్తజిబ్లకుం వలజిక్రుల్లాహి అక్బర్.**

*(Summary: Office Nashr-o-Isha'at, Translation: Incharge Telugu Desk)*

BOOK POST (PRINTED MATTER)

| From, | To, |
|---|---|
| ................................................ | ................................................ |
| ................................................ | ................................................ |
| ................................................ | ................................................ |
| ................................................ | ................................................ |